






# మనం

## మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం | 6 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 7


## త్వరలోనే ఐఓసి కార్యాలయం ప్రారంభం

-ముగింపు దశకు చేరుకున్న నిర్మాణం

-పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్



దుబ్బాక, సెప్టెంబర్ 05, మనం న్యూస్ః దుబ్బాక నియోజకవర్గ కేంద్రంలో నిర్మిస్తున్న సమీకృత కార్యాలయ సముదాయ పనులు త్వరలోనే పూర్తయి ప్రజలకు అందుబాటులోకి రానుందని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. దుబ్బాక మున్సిపల్ పరిధిలో నిర్మిస్తున్న ఐఓసి పనులను జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్‌తో కలిసి కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు ఎకరాల విస్తీర్ణంలో సుమారు రూ. 17 కోట్ల వ్యయంతో చేపడుతున్న పనులు ముగింపు దశకు చేరుకున్నాయని, కార్యాలయం వద్ద నీరు నిల్వకుండా ఉండేలా పంచాయతీరాజ్ ఈఈ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు పక్కన విద్యుత్ స్తంభాలను దూరంగా ఏర్పాటు ఏర్పాటు విద్యుత్ సరఫరా, ట్రాన్స్‌ఫార్మర్ సదుపాయం కల్పించాలని విద్యుత్ అధికారికి తెలిపారు. అదేవిధంగా కార్యాలయం చుట్టూరా హరితహారంలో భాగంగా పెద్ద మొక్కలు నాటాలని, సంపు నిర్మాణం పూర్తి కాగానే మిషన్ భగీరథ కనెక్షన్ ఇవ్వాలని డిఈకి ఆదేశించారు. మీటింగ్ హాల్, సబ్ రిజిస్ట్రార్, ధరణి సెక్షన్, మిగతా 2లో..

# మళ్లి బీఆర్ఎస్ సర్కారే.. డౌట్ లేదు

- దేశంలోనే తెలంగాణ నెం.1
- మోసపోతే గోస పడుతాం
- ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకం కావాలి
- నేటి నుండి ఎన్నికల ప్రచారం షురూ
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్



హుస్నాబాద్,సెప్టెంబర్ 5,(మనం న్యూస్)ః కొందరొచ్చి ఆరు చందమామలు పెడతం..ఏడు సూర్యులు పెడతం అని అరచేతిలో వైకుంఠం చూపుతరు.. మోసపోతే గోస పడుతం. అందుకే అందరినీ కోరేది ఒక్కటే. గ్రామాల్లో విచక్షణతో చర్చ చేసి, బ్రహ్మాండంగా నిర్ణయం తీసుకోవాలె. దీంతో మరోసారి అద్భుతంగా బీఆర్ఎస్ పార్టీ గెలవబోతున్నదని..అందులో ఎటువంటి డౌట్ లేదని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ అన్నారు. పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే సతీశ్ కుమార్ స్వంత కార్యాలయంలో నియోజకవర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ కార్యకర్తలకు దిశా, నిర్దేశం చేసారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయమని ఆయన స్పష్టం చేసారు. అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను అందజేస్తున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ అన్నారు. ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమవుతూ బీఆర్ఎస్ సర్కార్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటి ఇంటికి వివరించాలని ఆయన సూచించారు. ప్రతిపక్షాల మాటలు నమ్మితే మోసపోతామని... మోసపోతే గోసపడుతామంటే ప్రజలకు వివరించాలన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను సీఎం కేసీఆర్ దేశంలోనే నెం.1 స్థానంలో నిలిపారని ఆయన తెలిపారు. అధికారంలోకి వస్తే ప్రజలకు ఏమి చేస్తారో చెప్పకుండా ప్రతిపక్షాలు చౌకబారు విమర్శలు చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. రోజు రోజుకు శ్రుతిమించుతున్న ప్రతిపక్ష పార్టీల దుర్మార్గ చర్యలను ఎండగట్టి ఎక్కడికక్కడ బీఆర్ఎస్ శ్రేణులు బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలందరూ సిద్ధం కావాలని ఆయన సూచించారు. తెలంగాణ రాకముందు వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, రైతుబంధు, రైతుభీమా, కేసీఆర్ కిట్, కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి మిషన్ భగీరథలాంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం, ప్రజలే బలగమని ఆయన తెలిపారు. గ్రామ స్థాయి నుండి ప్రభుత్వ పథకాలను ఇంటింటికి చేరవేసి హ్యాట్రిక్ విజయానికి బాటలు వేయాలన్నారు. ఈ సమావేశంలో హన్మకొండ జడ్పీచైర్మన్ సుధీర్‌కుమార్, జడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, ఆయా మండలాల ఎంపీపీలు లకావత్ మానస, మాలోతు లక్ష్మి, అక్కనపేట జడ్పీటీసీ భూక్య మంగ, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజిత, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

### ఎన్నికల ప్రచారం షురూ.........

నేటి నుండి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ తెలిపారు. ఎల్కతుర్తి మండలంలోని జగన్నాథపూర్‌లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల సమర శంఖారావం పూరించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# నిర్ధేశిత లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలి

### ఎస్‌హెచ్‌జి మహిళా సంఘాల జీవనోపాధిలో మార్పు తేవాలి

### జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్

సిద్దిపేట, సెప్టెంబర్ 05, మనం న్యూస్ ప్రతినిధిః అధికారులు తమకు సంబంధించిన శాఖలో నిర్ధేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పని చేసి పురోభివృద్ధి సాధించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ సెర్ప్ అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్ధేశించిన లక్ష్యాల మేరకు ఆశించిన స్థాయిలో పురోగతి లేదని, డిపియం ఇతర అధికారులను మందలించారు. జిల్లాలో సెర్ప్ కార్యకలాపాలు స్వయం సహాయక మహిళా సంఘాల జీవనోపాధిలో మార్పు తీసుకురావాని, లక్ష్యానికి అనుగుణంగా పని చేయాలని సూచించారు. బ్యాంకు లింకేజీ, పిఎంఎఫ్ఎంఈ తదితర విషయాల పట్ల అధికారులు దృష్టి సారించాలని, మండల కేంద్రాల్లో పింఛన్‌లు సంబంధించిన అప్లికేషన్‌లు త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. ఏపియం గ్రామాల్లో ఎస్‌హెచ్‌జి మీటింగ్‌లు నిర్వహించి మహిళల జీవనోపాధిలో కొత్త ఆలోచనల గురించి చర్చించాలన్నారు. అదే విధంగా 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కుకు నమోదు కోసం ఫారం – 6 ద్వారా దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఏ పిడి రమేష్, అడిషనల్ డిఆర్‌డిఏ పిడి రవిందర్ పాల్గొన్నారు.



# త్వరలోనే ఐఓసి కార్యాలయం ప్రారంభం

మొదటి పేజీ తరువాయి..

తహసీల్దార్, ఆర్‌ఓ ఛాంబర్, పంచాయతీరాజ్ ఏఈ, ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్, వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లను పరిశీలించి, అన్ని గదుల్లో ఇంటర్నెట్ సదుపాయం కల్పించాలని, ప్రతి గదికి నెంబరింగ్ ఇస్తూ కార్యాలయ పేర్లతో బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ముందుగా అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ





కార్యాలయాలను నూతన ఐఓసిలోకి తరలించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని, భద్రత దృష్ట్యా సిసి కెమెరాలను జిల్లా అడిషన్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమీషనర్‌కు తెలిపారు. వీలైనంత త్వరగా సమీకృత కార్యాలయం ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్, ఎంపిడిఓ, పంచాయతీరాజ్, మున్సిపల్, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం రైతు ప్రభుత్వం



చిన్నకోడూరు, సెప్టెంబర్ 05, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం రైతు ప్రభుత్వమని కస్తూరిపల్లి గ్రామ సర్పంచ్ పోచబోయిన పద్మస్వామి అన్నారు. కస్తూరిపల్లి చెక్‌డ్యామ్ నిర్మాణానికి రూ.3.28 కోట్లు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుల ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ నాడు నెర్రెలు పారిన భూములన్నీ నేడు కాళేశ్వర జలాలతో ఆకుపచ్చ వర్ణాన్ని అద్దుకున్నాయన్నారు. నాడు ఏ చెరువు నిండలేదు, నేడు ఏ చెరువు ఏ కాలమనకుండా మత్తళ్లు దుంకుతున్నాయన్నారు. చుక్కచుక్కను ఒడిసిపట్టి చెక్‌డ్యామ్‌లను నిర్మించి రైతుల సాగునీటి గోసను నిర్మూలిస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. అన్ని రంగాల్లో ముందున్న తెలంగాణ యావత్ దేశానికి రైతాంగంలో ఐకాన్‌గా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసికి పితృ వియోగం

### అంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



బెజ్జంకి, సెప్టెంబర్ 05, మనం న్యూస్: బెజ్జంకి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామ మాజీ ఎంపిటిసి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ముక్కిస తిరుపతిరెడ్డి తండ్రి మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మానకొండూరు ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ గ్రామానికి చేరుకొని తిరుపతిరెడ్డి తండ్రి పార్థివ దేహానికి నివాళులు అర్పించి తిరుపతిరెడ్డిని పరామర్శించారు. అనంతరం ఆయన అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

## పేదింటి వివాహిత పెళ్లికి రజక సంఘం నాయకుల చేయూత



జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 05, మనం న్యూస్: జగదేవ్‌పూర్ మండల రజక సంఘం తరుపున దుద్దెడ గ్రామానికి చెందిన ఓ పేదింటి పెళ్లి కూతురు వివాహానికి జగదేవ్‌పూర్, గజ్వేల్ మండలాలకు చెందిన రజక సంఘం నాయకులు ఉచితంగా పెళ్లి వస్తువులు అందించారు. ఈ సందర్భంగా దుద్దెడకు చెందిన బస్వరాజు యాదగిరి లక్ష్మి నర్సవ్వల కుమార్తె రేణుక పెళ్లి సంఘం మండల రజక సంఘం అధ్యక్షులు రాచమల్ల ఎల్లేష్, గజ్వేల్ మండల ప్రజ్ఞాపూర్ గ్రామానికి చెందిన రజక సంఘం నాయకులు మెతుకు నర్సింలు, జగదేవ్‌పూర్ మండల రజక సంఘం గౌరవ అధ్యక్షులు అక్కారం నరసింహులు, రాములు, పోలీస్ కానిస్టేబుల్ వీణలు రూ. 40 వేల విలువైన పెళ్లి సామాను అందించారు. ఎల్లేష్ మాట్లాడుతూ సామాజిక రంగాల్లో సేవ చేయడం మనిషి జీవితంలో ఎంతో మానసిక ఆనందాన్నిస్తుందన్నారు. మన సంపాదనలో కొంత సామాజిక సేవా కార్యక్రమాలకు వెచ్చిస్తే జీవితాలకు సార్థకత ఏర్పడుతుందన్నారు.

## మస్కూరి బచ్చమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలి



గజ్వేల్, సెప్టెంబర్ 05, మనం న్యూస్: మస్కూరి బుచ్చమ్మకు ఉన్న పూరిగుడిసె కాస్తా కూలిపోయి విస్తారంగా కురుస్తున్న వర్షానికి బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్న బుచ్చమ్మ కుటుంబానికి ప్రభుత్వం గృహలక్ష్మి పథకం వర్తింపజేసి ఆదుకోవాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏగొండ స్వామి, మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి, డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణులు కోరారు. 9వ వార్డులో నివాసముంటున్న బుచ్చమ్మ కుటుంబం కనీసం నిలువ నీడలేకుండా ఉన్నందున ప్రభుత్వం ఆదుకొని నిరుపేదరాలికి అండగా ఉండాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు.

## రాజ్మా గింజలతో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రం

### నివాళులర్పించిన రామకోటి రామరాజు

గజ్వేల్, సెప్టెంబర్ 05, మనం న్యూస్: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతరత్న తొలి ఉప ముఖ్యమంత్రి అయిన డా. సర్వేపల్లి రాధాకృష్ణ 136వ జయంతి సందర్భంగా ఆయన చిత్రాన్ని రా జ్మా గింజలతో ఐదు అడుగుల చి త్రాన్ని రామకోటి రామరాజు తన కార్యాలయంలో మంగళవారం ఆవి ష్కరించి ఘన నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురులో 'గు'అంటే చీకటి, 'రు' అంటే పోగొట్టేది. అంటే మనసులోని అజ్ఞానాన్ని తొలగించే వారు గురువు అని అర్థమని వివరించారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం, రాధాకృష్ణ జయంతి కూడా నేడే అని, ఈ జయంతిని ప్రభుత్వం సెప్టెంబర్ 5న నిర్వహి స్తున్నందున తనకు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు ఈ చిత్రం అంకితమిస్తున్నానన్నారు.



# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన రాములు

### సిద్దిపేటలో సన్మానించిన జెడ్పి ఛైర్మన్, డిఈఓ



తొగుట, సెప్టెంబర్ 05, మనం న్యూస్: తొగుట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న బి. రాములు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ, జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డిలచే అవార్డుతోపాటు సన్మానం అందుకున్నారు. 2002లో ఉపాధ్యాయుడిగా మొదటిసారి నియామకం అయి దౌల్తాబాద్ మండలం శేరిపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసిన అనంతరం, పెద్దమాసంపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో కొన్నేళ్లు పని చేసి 2018 జూలై నుండి తొగుట ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్నారు. అనతి కాలంలోనే మంచి పేరు గడించారు. 2019లో తొగుట మండల ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు వరించింది. పాఠశాలలో కృత్యాధారణ బోధనతో విద్యార్థులకు అర్థమయ్యే పద్ధతిన వారి మానసిక స్థాయికి తగ్గట్టు విద్యాబోధన



చేయడం రాములు ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. చిన్న పిల్లల మనస్తత్వంను అనుసరించి విద్యాబోధన చేస్తూ అందరి మన్ననలు పొందుతూ నేడు ఆయన ప్రతిభకు గుర్తింపుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన రాములుకు టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పన్యాల జనార్దన్‌రెడ్డి మండల శాఖ ప్రధాన కార్యదర్శి యాదయ్య, పృథ్వీధర్‌రావు, బాలరాజు, నర్సింహారావు, రాజు, టిపిటిఎఫ్ తొగుట మండల శాఖ తరుపున శుభాకాంక్షలు తెలిపారు.

# సమాజంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర

## జిల్లా సెక్రటోరియల్ అధికారి బేతి భాస్కర్

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 05, మనం న్యూస్ః సమాజంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర అని జిల్లా సెక్టోరియల్ అధికారి బేతి భాస్కర్ అన్నారు. ప్రోగ్రెసివ్ పేరెంట్స్ లీగ్ ఆధ్వర్యంలో మంగళవారం మిట్టపల్లి బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ రాష్ట్రపతిగా ఎదగడం ఉపాధ్యాయ వృత్తికి గర్వకారణమని అన్నారు. ఉపాధ్యాయులను ఇష్టపడిన విద్యార్థులు ఉన్నత స్థాయిలో స్థిరపడుతారని, విద్యార్థులను ఇష్టపడిన ఉపాధ్యాయులు అనేక విజయాలు సాధిస్తారని తెలిపారు. ప్రపంచమంతా భారతదేశం వైపు చూస్తుందన్నారు. 21వ శతాబ్ధంలో ఉత్తమమైనది, ఉన్నత విద్య కోసం. సమాజంలో స్త్రీ, పురుష సామాజిక సమానత్వం కోసం ప్రభుత్వాలు పని చేస్తున్నాయన్నారు. ఉపాధ్యాయులు వారు ఎదుర్కొన్న కష్టాలను అనుభవించిన బాధలను, వారు నేర్చుకున్న కొత్త అంశాలను ధారపోస్తేనే విద్యార్థులు ఉత్తములుగా ఎదుగుతారని, అలాంటి ఉపాధ్యాయులను నేడు అనేక రకాలుగా కించపరుస్తున్న దుస్థితి ఏర్పడడం బాధాకరమన్నారు. ఉపాధ్యాయులను ఎగతాళి చేస్తే సమాజం భ్రష్టుపట్టిపోతుందని చెప్పారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సిద్దిపేట జిల్లా రీజనల్ కో ఆర్డినేటర్ నిర్మల మాట్లాడుతూ జిల్లాలోని గురుకుల



పాఠశాలలోని ఉపాధ్యాయుల కృషి ఫలితంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. ఇష్టపడి చదివిన ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలలో స్థిరపడుతారని సూచించారు. అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయులను , సిబ్బందిని ఘనంగా సన్మానించారు.



# అక్రమ కట్టడాల కూల్చివేత

కొండపాక, సెప్టెంబర్ 05, మనం న్యూస్ః కొండపాక మండలం విశ్వనాథపల్లి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల వద్ద ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను రెవెన్యూ అధికారులు మంగళవారం కూల్చివేశారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కోసం కేటాయించిన స్థలంలో కాకుండా ముందుకు జరిపి కాంపౌండ్ నిర్మాణాన్ని చేపట్టారు. ఈ విషయంలో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు అందడంతో పోలీసుల సహాయంతో అక్రమంగా నిర్మించిన కట్టడాలను మంగళవారం కూల్చివేశారు.



# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన ఎస్ఓ స్వర్ణలత

## సన్మానించిన జెడ్పీ ఛైర్‌పర్సన్ రోజాశర్మ

మిరుదొడ్డి, సెప్టెంబర్ 05, మనం న్యూస్ః 2023 విద్యా సంవత్సరంలో ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాలో సిద్దిపేట జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా మిరుదొడ్డి కేజిబివి స్పెషల్ ఆఫీసర్ స్వర్ణలత ఎంపికయ్యారు. ఈ మేరకు సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంగళవారం రోజున జరిగిన కార్యక్రమంలో జెడ్పి ఛైర్‌పర్సన్ వేలేటి రోజా శర్మ మిరుదొడ్డి కేజిబివి స్పెషల్ ఆఫీసర్ స్వర్ణలతను శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పురస్కారం తనపై మరింత బాధ్యత పెంచిందని, జిల్లా అధికారుల నేతృత్వంలో ఈ పురస్కారం అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభుదాస్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



కొండపాక, సెప్టెంబర్ 05, మనం న్యూస్ః ఉపాధ్యాయ దినోత్సవాన్ని మంగళవారం రోజున మండలంలో ఘనంగా నిర్వహించారు. కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో సర్పంచ్ పోల్కంపల్లి జయంతి నరేందర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సత్కరించారు. కొండపాక మండలంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో సర్పంచ్ ఆరెపల్లి మహదేవ్ ఉపాధ్యాయులను సత్కరించారు. అదేవిధంగా మండల పరిధిలోని ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# మృతురాలి కుటుంబానికి పోచంపల్లి ఆర్థిక సాయం



చేర్యాల, సెప్టెంబర్ 05, మనం న్యూస్ః చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని తూర్పు గుంటూరుపల్లికి చెందిన పల్ల తులసమ్మ (60) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. దీంతో మున్సిపల్ కౌన్సిలర్ మంగోలు చంటి స్థానికసంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి సమాచారం అందించాడు. వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని మంగోలు చంటి చేతుల మీదుగా వారి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా పోచంపల్లికి పట్టణ ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామన్నారు.

# తొగుట మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

తొగుట, సెప్టెంబర్ 05, మనం న్యూస్ః గురుపూజోత్సవం సందర్భంగా తొగుట మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రంలో మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఎంపిడిఓ శ్రీధర్, ఎంఈఓ సత్తు యాదవరెడ్డిలు మంగళవారం ఘనంగా సన్మానించారు. 2023 సంవత్సరపు తొగుట మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిలో కాన్గల్ జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కత్తి శ్రీనివాస్, స్కూల్ అసిస్టెంట్‌లు ఎం. భూమయ్య (జెడ్పిహెచ్ఎస్ ఎల్లారెడ్డిపేట), జే. విజయభాస్కర్ (జెడ్పిహెచ్ఎస్





ఎల్లారెడ్డిపేట), ఎల్. బిక్షపతి (జెడ్పిహెచ్ఎస్ గుడికందుల), వై. సుజాత (జెడ్పిహెచ్ఎస్ ఘనపూర్), ఎం. రామచంద్రయ్య (యుపిఎస్ గోవర్ధనగిరి), వి. స్వర్ణలత (కేజిబివి తొగుట), సి.హెచ్. నరసింహారావు (జెడ్పిహెచ్ఎస్ వెంకట్రావుపేట), ఎస్‌జిటిలు గాజుల సతీష్ (యుపిఎస్ పల్లెపహాడ్), లచ్చుగారి కనకారెడ్డి (యుపిఎస్ లింగాపూర్), రచ్చరామ్మోహన్ (యుపిఎస్ జప్తిలింగారెడ్డిపల్లి ), పి.నరసింహారెడ్డి (పి.ఎస్. కాన్గల్), బి. విద్య (పి.ఎస్. తుక్కాపూర్ ఎక్స్‌రోడ్), నల్ల సుమలత (యుపిఎస్ తుక్కాపూర్), బి. శ్రీలత




(యుపిఎస్ పెద్ద మాసంపల్లి), బి. బాలకృష్ణ (పిఎస్ వెంకట్రావుపేట), వి శ్రీధర్ (యుపిఎస్ లింగాపూర్), తుపాకుల కిరణ్ కుమార్ (యుపిఎస్ జప్తిలింగారెడ్డిపల్లి), కాముని రఘు (పిఎస్ కాన్గల్), తెలుగు పండిట్ పోలీస్ యాదగిరి (జెడ్పిహెచ్ఎస్ కాన్గల్), హింది పండిట్ (జి. శ్రీనివాస్‌రెడ్డి జెడ్పిహెచ్ఎస్ తొగుట), సిఆర్‌పి ఎం. బాలకృష్ణ (జెడ్పిహెచ్ఎస్ తొగుట కాంప్లెక్స్)లు ఉన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులు, సిఆర్‌పిలుగా ఎంపికైన తోటి ఉపాధ్యాయులకు పిఆర్‌టియు తొగుట మండల శాఖ పక్షాన ఆ శాఖ మండల అధ్యక్షులు పి. రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎల్. కనకారెడ్డి, టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జనార్ధన్‌రెడ్డిలు అభినందించారు. అనంతరం ఎంపిడిఓ శ్రీధర్, ఎంఈఓ యాదవరెడ్డిలను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

# కిరాయి కిరికిరిల్లేవ్.. ఇక సొంతింటి సంతోషాలే



- పైసా ఖర్చు, పైరవీలు లేకుండా సొంతింట్లోకి
- హుస్నాబాద్‌లో పేదల కల నెరవేరిన వేళ
- నిరుపేదలకు సర్కారు ఆత్మగౌరవ సౌధాలు
- 260 మందికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పత్రాల పంపిణీ
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్

హుస్నాబాద్, సెప్టెంబర్ 5,(మనం న్యూస్)ః చిన్నాచితక ఉద్యోగాలు... చాలీ చాలని ఆమ్దానీ..ఉన్న సంపాదనంతా ఇంటి కిరాయికే సరిపాయె. ఇక ఆరోగ్యం, పిల్లల చదవుల సంగతి దేవుడెరుగు. ఇలాంటి వారందరికీ సీఎం కేసీఆర్ పెద్ద దిక్కులా మారారని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ అన్నారు. హుస్నాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో మున్సిపల్ పరిధిలోని 260 మంది డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పట్టాలను లబ్దిదారులకు ఆయన పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ మాట్లాడుతూ రూపాయి ఖర్చు లేకుండా, పారదర్శకంగా హుస్నాబాద్‌లో సొంతింటి కలను సాకారం చేసామన్నారు. ఒకే రోజు 260 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పట్టాలను పంపిణీ చేసామని ఆయన తెలిపారు. కలలో కూడా ఊహించని విధంగా నిలువ నీడలేని కుటుంబాలకు సగర్వంగా బతికే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. అద్దె ఇండ్ల నుంచి ఆత్మగౌరవ భవనాల్లోకి అడుగుపెడుతున్నందుకు వారంతా పట్టరాని సంతోషంతో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. పేదలు ఆత్మగౌరవంతో బతకాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేదల సొంతింటి కల సాకారం చేసే దిశగా సకల సౌకర్యాలతో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను సద్వినియోగపరుచుకోవాలని ఆయన సూచించారు. ఇల్లు ఇస్తా అని మాటిచ్చాడు.. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని ఆయన కొనియడారు. ఈ సారి కూడా ప్రజలు కేసీఆర్‌ను ఆశీర్వదించి బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని ఆయన కోరారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ, త్రాగునీరు వంటి అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించినట్లు ఆయన తెలిపారు. లబ్దిదారుల కేటాయింపులో ఎవరి జోక్యం లేకుండా పారదర్శకంగా నిర్వహించడం జరిగిందన్నారు. పేదవారు ఆత్మగౌరవంతో బ్రతకాలనే ఉద్దేశ్యంతోనే ఇండ్లు కట్టించడం జరిగిందన్నారు. అలాగే సొంత స్థలం కలిగి ఉన్న



ఇల్లు లేని ప్రతి కుటుంబానికి గృహాలక్ష్మీ పథకం వర్తింపజేసి రూ.3 లక్షల ప్రభుత్వ సహాయం అందజేస్తామన్నారు. గృహలక్ష్మీ పథకాన్ని నిరుపేదలందరూ సద్వినియోగపరుచుకోవాలని ఆయన సూచించారు. గృహలక్ష్మీ పథకానికి ఎలాంటి పైరవీలు అవసరం లేదని, అర్హులకే అందజేస్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో హన్మకొండ జడ్పీచైర్మన్ సుధీర్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, జడ్పీవైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, ఆర్డీవో బెన్‌షాలోమ్, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, కౌన్సిలర్‌లు వాల సుప్రజ, భూక్య సరోజన, భాగ్యరెడ్డి, గోవిందు రవి, బోజు హరీశ్, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజిత, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులున్నారు.



## ఘనంగా వైస్ ఛైర్మన్ అనిల్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు

### లార్డ్ అనాథ వృద్ధాశ్రమంలో కేకు కట్ చేసి సంబరాలు

జిన్నారం, సెప్టెంబర్ 05, మనం న్యూస్ః మున్సిపల్ పరిధిలోని మల్లన్నబస్తీలోని లార్డ్ అనాథ వృద్ధాశ్రమంలో కాంగ్రెస్ నేత బొల్లారం మున్సిపల్ వైస్ ఛైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు బిసి సెల్ అధ్యక్షులు కాటారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంతిరెడ్డి బాలసుబ్రహ్మణ్యరెడ్డి హాజరై కేకు కట్ చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు లావణ్య, బొల్లారం కాంగ్రె నాయకులు కుర్మయ్య, ఈశ్వర్‌రావు, నవీన్‌రెడ్డి, హనుమంత్, కుమార్, సతీష్, ఉపేంద్ర, యూత్ కాంగ్రెస్ నాయకులు నందు, రంగ, సాయి నిఖిల్, నరసింహ, సాయి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# మల్లన్న ఆలయ ఛైర్మన్ అవినీతిలో అడ్డూ అదుపు లేదు

### పులిహోర కుంభకోణంలో ఉద్యోగులను బలి చేస్తున్నారు

### సిపియం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి

కొమురవెల్లి, సెప్టెంబర్ 05, మనం న్యూస్ః కొమురవెల్లి మల్లన్న ఆలయ ఛైర్మన్ అవినీతికి అడ్డు అదుపు లేకుండా పోతుందని సిపియం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి ఆరోపించారు. మంగళవారం కొమురవెల్లి పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లన్న ఆలయ ఛైర్మన్ చేస్తున్న అవినీతికి కాదేదీ అనర్హం అన్నట్లు వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే సమావేశానికి 1500 ప్యాకెట్లు పులిహోరను డబ్బులు చెల్లించకుండా వాడుకున్నాడని, విషయం బయటకు పొక్కడంతో గుట్టుచప్పుడు కాకుండా డబ్బులు జమ చేయడమే ఛైర్మన్ అవినీతికి నిదర్శనమన్నారు. ఎమ్మెల్యే ఇచ్చిన డబ్బులను పులిహోరకు చెల్లించకపోవడం సిగ్గుచేటన్నారు. ఛైర్మన్ చేసే తప్పులకు ఉద్యోగులను బలిచేసే ప్రయత్నం చేస్తున్నారన్నా. ఆలయంలో పనులు చేస్తున్న కాంట్రాక్టర్ల దగ్గర కమీషన్‌లు తీసుకుంటున్నాడని ఆరోపించారు. కాంట్రాక్టర్లు నాణ్యతా రాహిత్యంగా నిర్మాణాలు చేస్తున్నారని, ప్రసాదాల విక్రయశాల పగుళ్ల రావడమే ఇందుకు నిదర్ధనమన్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వద్ద ఆలయానికి ప్రసాదాల ముడి సరుకులు అందించే కాంట్రాక్టర్ వద్ద లంచాలు తీసుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు.




ఆలయంలో జరిగిన అవినీతిపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్థతో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఛైర్మన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాంసాగర్ సర్పంచ్ తాడూరి రవిందర్, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కిష్టారెడ్డి, మత్స్యకార్మిక సంఘం జిల్లా డైరెక్టర్ తేలు ఇస్తారి , నాయకులు మేకల కృపాకర్, తాడూరి మల్లేశం, నీల బిక్షపతి, సార్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొరివి కృష్ణస్వామి 130వ జయంతిని విజయవంతం చేయండి




### జిల్లా అధ్యక్షులు పిట్టల రాజు ముదిరాజ్

గజ్వేల్, సెప్టెంబర్ 05, మనం న్యూస్ః స్వాతంత్ర్య సమరయోధుడు, హైదరాబాద్ మాజీ మేయర్, బహుముఖ ప్రజ్ఞాశాలి ముదిరాజ్ సంఘ స్థాపకుడు కొరివి కృష్ణ స్వామి అని ధర్మారం సర్పంచ్, జిల్లా కొరివి కృష్ణస్వామి అధ్యక్షులు పిట్టల రాజు ముదిరాజ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన గురువారం సికింద్రాబాద్ జూబ్లీ బస్టాండ్ సమీపంలో జరిగే కృష్ణస్వామి ముదిరాజ్ 130వ జయంతి సందర్భంగాలు నిర్వహించే ఉత్సవాల్లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉదయం 8 గంటల నుండి ప్రజ్ఞాపూర్ హరిత హోటల్ నుండి భారీ కాన్వాయ్‌తో బయలుదేరడం జరుగుతుందని, ఇందుకు ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాలన్నారు. ఈ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు ధర్మాన, సంఘం మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు వ్యాకల కనకయ్య, యూత్ విభాగం అధ్యక్షులు తీగుల్ల సత్యం, జగదేవ్‌పూర్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాగుల రాజు హాజరవుతారన్నారు.

## మల్లన్న సాగర్‌ను సందర్శించిన

# విదేశాల ప్రతినిధులు



తొగుట, సెప్టెంబర్ 05, మనం న్యూస్ః పర్యావరణ ప్రభావంపై అంతర్జాతీయ శిక్షణ కార్యక్రమంలో భాగంగా 13 దేశాలకు చెందిన 30 మంది ప్రతినిధుల బృందం మంగళవారం మల్లన్న సాగర్ ప్రాజెక్టును సందర్శించారు. తెలంగాణలో 2014-15లో 45 లక్షల ఎకరాలు సాగు చేయగా అందులో 1.72 కోట్లు సాంస్కృతికంగా కమాండ్ ఏరియా అందుబాటులో ఉందని, సాగు చేయకుండా మిగిలిపోయిన భూమిని ప్రస్తావిస్తూ కాళేశ్వరం లిఫ్ట్ పథకం నిర్మాణం ఆవశ్యకతను డిఈఈ చెన్ను శ్రీనివాస్‌రావు బృందానికి వివరించారు. సంవత్సరానికి బంజరు, మరోవైపు గోదావరి నదికి ఉపనది అయిన ప్రబాహితలో పుష్కలంగా నీరు అందుబాటులో ఉందని, అందుకే కాళేశ్వరం ప్రాజెక్టులో 240 టిఎంసీల నీటిని సిడబ్ల్యూసి నుండి ఎత్తివేయడానికి రూపొందించిన గోదావరి బేసిన్ నుండి 950 టిఎంసి నీటిని కేటాయించారన్నారు. డిసెంబర్ 2017లో ఈ పథకానికి పర్యావరణ ఆమోదం కూడా లభించిందని, కాళేశ్వరం ప్రాజెక్టు ఆధారంగా రాష్ట్రంలో అభివృద్ధి చెందిన ఆయకట్టుతో పాటు తాగునీటి వ్యవస్థను, మిషన్ కాకతీయ కింద 45, 600 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల పునరుద్ధరణ, నీటిని ఎత్తిపోయడం వంటి వివిధ దశల్లో సాగునీటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి తెలంగాణలో అనుసరించిన శాస్త్రీయ విధానాన్ని వివరించారు. 10 పంప్‌హౌజ్‌లు, రిజర్వాయర్ల ద్వారా మేడిగడ్డ నుండి 88 మీ. ఎత్తు నుండి కొండపోచమ్మ వరకు 618 మీటర్ల ఎత్తు వరకు ఈ పథకంలో 1500 కి.మీ.ల నెట్‌వర్క్, 200 కి.మీ.ల టన్నెల, 98 కి.మీల. ప్రెజర్ మెయిన్స్ ఉన్నాయన్నారు. నీటిపారుదల మౌలిక సదుపయాల అభివృద్ధి కారణంగా వ్యవసాయంలో వృద్ధి, వ్యవసాయ ఉత్పాదకత, భూగర్భ జలాల పెరుగుదల మునుపటి, ప్రస్తుత పరిస్థితులను తెలియజేశారు. ఇంతటి భారీ స్థాయి ప్రాజెక్టు నిర్మాణం కోసం తక్కువ వ్యవధిలో అవలంభించిన నిర్మాణ పద్ధతి గురించి బృంద సభ్యులు ఆసక్తిగా తిలకించారు. విదేశీ ప్రతినిధుల బృందానికి డిఈఈ శ్రీనివాస్‌రావు, ఈఈ సాయిబాబు, వెంకటేశ్వర్‌రావు, ఇంజనీర్లు పథకం గురించి వివరించారు.

# జర్నలిస్టుల పాత్ర ఎనలేనిది

సిద్దిపేట, సెప్టెంబర్ 05, మనం న్యూస్ః ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య వారధులు జర్నలిస్టులని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గంప శ్రీనివాస్ అన్నారు. ఈనెల 6వ తేదీన జర్నలిస్టు డేను పురస్కరించుకొని మంగళవారం నాడు జిల్లా కేంద్రంలో వాసవి క్లబ్, వాసవి యూత్ క్లబ్, వాసవి వనిత క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గంప శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజానికి ఏ విషయం తెలియాలన్నా జర్నలిస్టులే మూలధారమని, వాసవి క్లబ్ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ఎనలేనిదన్నారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను స్థానిక జర్నలిస్టులు వార్తల రూపంలో వెలుగులోకి తీసుకురావడం ద్వారానే మరెంతో మంది దాతలు తాము సహాయం చేస్తే సమాజంలో మంచి పేరు వస్తుందన్న ఆలోచనతో ముందుకు వస్తున్నారన్నారు. వాసవి క్లబ్ రీజియనల్ చైర్మన్ పుల్లూరి శివకుమార్ మాట్లాడుతూ వాసవి క్లబ్ ప్రారంభం నుండి స్థానిక జర్నలిస్టులంతా గొప్ప మనసుతో వాసవి కార్యక్రమాలను వార్తల రూపంలో ప్రజలకు తెలియజెప్పడం ద్వారానే సేవా కార్యక్రమాల నిర్వహణలో సిద్దిపేట వాసవి క్లబ్‌కు రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందన్నారు. ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య వారధులు జర్నలిస్టులని, ఏ సమస్యనైనా జర్నలిస్టులు వార్తగా ప్రచురిస్తే అతి త్వరగా పరిష్కారమవుతుందన్నారు. సీనియర్ జర్నలిస్టు బబ్బూరి రాజు మాట్లాడుతూ తాము వార్తలు రాయడం ద్వారా ఎంత సంతోషపడుతామో, మీ వార్త బాగుంది, సమస్య పరిష్కారమైందంటే ఇంకా సంతోషపడుతామన్నారు. జర్నలిస్టులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న వారెందరో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ సమాజానికి ఏదైనా మంచి చేయాలన్న తలంపుతో వచ్చినందున



సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. వాసవి క్లబ్ ఎంతో మంది నిరుపేదలకు, అన్నార్థులకు, పేదలకు సహాయ సహకారాలు అందిస్తుందని, అందువల్లనే వాసవి వార్తల ప్రచురణకుతాము కూడా ఎంతో ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు చింత రాజేంద్ర ప్రసాద్, యూత్ క్లబ్ అధ్యక్షులు అర్వపల్లి హరికిరణ్, వనిత క్లబ్ అధ్యక్షురాలు తొడుపునూరి కృష్ణవేణి, ప్రతినిధులు గంప కృష్ణ, గ్యాదరి శ్రీనివాస్, మాంకాల నవీన్‌కుమార్, చకిలం రవి, ఐత శంకర్, మాంకాల శ్రీనివాస్, భుక్క శివకుమార్, జర్నలిస్టులు రాజు, యాదవరెడ్డి, పాండు, రంగధాంపల్లి శ్రీను, వెంకట్, శ్రీనివాస్, భాస్కర్, సతీష్, బాబురావు, చందు పాల్గొన్నారు.

# ఆశాల సమస్యలు పరిష్కరించాలి

### పిహెచ్‌సిల ఎదుట ఆశా కార్యకర్తల నిరసన

మిరుదొడ్డి, సెప్టెంబర్ 05, మనం న్యూస్ః రాష్ట్రంలో ఆశా వర్కర్లు గత కొన్నేళ్లుగా విధులు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్య ప్రమాణాన్ని పెంచేందుకు నిరంతరం కృషి చేస్తున్నా ప్రభుత్వం వారిని గుర్తించకపోవడం చాలా బాధాకరమని సిఐటియు జిల్లా కార్యదర్శి గోపాల స్వామి అన్నారు. మంగళవారం రోజున మిరుదొడ్డి మండల కేంద్రంలోని పిహెచ్‌సి వద్ద, అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలోని పిహెచ్‌సి వద్ద ఆశా కార్యకర్తలు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ ఆసుపత్రి వైద్యులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం వెంటనే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ. 18 వేలు పెంచి, పారితోషికం లేని అదనపు పనులు తమతో చేయించరాదన్నారు. టిబి స్పుటమ్ డబ్బాలను ఆశాలతో మోయించే పనిని రద్దు చేయించాలని, టిబి, లెప్రసీ, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, ఆశాలకు పనిభారం తగ్గించాలని, వాలంటీర్లను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. 2021 జూలై నుండి డిసెంబర్ 6 నెలల పిఆర్‌సి ఎరియర్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా క్వాలిటీతో కూడిన ఐదేళ్ల పెండింగ్ యూనిఫామ్‌లు



అందించడంతోపాటు పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు.

# భవిష్యత్ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు

### ఘనంగా గురుపూజోత్సవం

### ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

### టిఎస్‌హెచ్‌డిసి చైర్మన్ చింతా ప్రభాకర్

సంగారెడ్డి, సెప్టెంబర్ 05, మనం న్యూస్ః భావి భారత సమాజాన్ని నిర్మించే నిర్మాతలు, విద్యార్థుల జీవితాల్లో జ్ఞానం అనే వెలుగులు నింపే కొవ్వొత్తులు ఉపాధ్యాయులు అని టిఎస్‌హెచ్‌డిసి చైర్మన్ చింతా ప్రభాకర్, జెడ్పి చైర్‌పర్సన్





మంజుశ్రీ జైపాల్‌రెడ్డి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంగళవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యం నుండి విద్యార్థికి విద్యా బద్ధులతో పాటు క్రమశిక్షణ, సమాజంలో ఎలా బతకాలి అన్నదానిపై ఉపాధ్యాయులు నేర్పించడంలో విద్యార్థులు ఉపాధ్యాయులకు గుండెల్లో గుడి కడుతూ తమ అభిమానాన్ని చాటుతారన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు అందించే విద్యాబోధన ద్వారా విద్యార్థుల తల్లిదండ్రుల ఖ్యాతి పెరుగుతుం దని, ఒక




దీపం వేయి దీపాలను వెలిగించినట్లుగా ఒక ఉపాధ్యాయుడు వేయి మంది విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపుతాడన్నారు. తెలంగాణ సాధనలో ఉపాధ్యాయుల పాత్ర అమోఘమని, ఉమ్మడి జిల్లాకు సంబంధించి విద్యా సంస్థల్లో రాష్ట్ర స్థాయిలోనే ప్రథమ స్థానంలో నిలవడం ఉపాధ్యాయుల గొప్పతనమని పేర్కొన్నారు. అనంతరం జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయును జెడ్పి చైర్‌పర్సన్ మంజుశ్రీ ఘనంగా సన్మానించారు. అదేవిధంగా వివిధ కేటగిరీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 120 మంది ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ వెంకటేశ్వర్లు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి, సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, ఏఎంసి చైర్మన్ ప్రభు గౌడ్, మాజీ సిడిసి చైర్మన్ విజేందర్‌రెడ్డి, ఆయా ఉపాధ్యాయ సంఘాల నేతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు

## శ్రీవాణి టెక్నో స్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం




సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 05, మనం న్యూస్ః విద్యార్థినీ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని శ్రీవాణి టెక్నో స్కూల్ డైరెక్టర్ సి.హెచ్. సత్యం అన్నారు. మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పట్టణం లోని భారత్‌నగర్‌లోని శ్రీవాణి టెక్నో స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. సత్యం మాట్లాడుతూ అజ్ఞానం అనే అంధకారాన్ని తొలగించి విజ్ఞానాన్ని ఇచ్చేది గురువు అని, తల్లిదండ్రుల తర్వాత ఆ స్థానం గురువులకు ఉందని, మాతృదేవో భవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అనే నానుడి గుర్తు చేశారు. తల్లి జన్మనిస్తే, తండ్రి ఆలనపాలన చూస్తాడని, గురువు మాత్రం మేధస్సుతో విద్యార్థులను ఓ అద్భుత శక్తిగా మలుస్తాడన్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి గెలుపొందిన ఉపాధ్యా యులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఉపాధ్యాయినీ, ఉపాధ్యా యులను విద్యార్థులు శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కృపాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 05, మనం న్యూస్ః డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను స్థానిక వైశ్య భవన్‌లో మంగళవారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన 15 మంది ఉపాధ్యాయులకు వాసవి క్లబ్ ఆధ్వర్యంగా ఘనంగా సన్మానించి వారికి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గంప శ్రీనివాస్, కొర్తివాడ రాజేందర్ గుప్తలు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలే నిదని, దేశ భవిష్యత్తు వారి చేతిలోనే ఉంటుందని, ఒక సైంటిస్ట్ కావాలన్నా, ఒక ఇంజనీర్ కావాలన్నా, డాక్టర్ కావాలన్నా ఎలాంటి గొప్ప వ్యక్తులనైనా తీర్చిదిద్దాలంటే అది ఉపాధ్యా యులతోనే సాధ్యమన్నారు. అనంతరం వాసవి క్లబ్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సిద్దిపేట వాసవి క్లబ్ ద్వారా 8 నెలల్లో సుమారు 350 సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్‌లు గంప కృష్ణమూర్తి, యాద శ్రీనివాస్, రీజియన్ ఛైర్మన్ పుల్లూరి శివకుమార్, వాసవి వినత క్లబ్ అధ్యక్షురాలు తొడుపునూరి కృష్ణవేణి, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు అర్వపల్లి హరికిరణ్, కార్యదర్శి చకిలం రవి, కోశాధికారి బూరుగు వేణుగోపాల్, తమ్మిశెట్టి విజయలక్ష్మి, పిఆర్ఓ అయిత శంకర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో వృద్ధురాలికి చేయూత




గజ్వేల్, సెప్టెంబర్ 05, మనం న్యూస్ః పట్టణంలోని 9వ వార్డుకు చెందిన నిరుపేద వృద్ధురాలు మస్కూరి బుచ్చమ్మకు మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో రూ. 2 వేల నగదుతోపాటు నెలకు సరిపడా బియ్యం, నిత్యావసరాలు అందించారు. ఈ సంద ర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్ మాట్లాడుతూ మానవసేవే మాధ వ సేవ అని లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వృద్ధురాలి ధీనగాథను జర్నలిస్టు స్వామి వెలుగులోకి తీసుకురావడంతో తక్షణ సాయంగా చిన్న సహాయం అందించినట్లు తెలిపారు. ప్రభుత్వం నిరుపేద మహిళకు వెంటనే డబుల్ బెడ్‌రూమ్ ఇచ్చేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో దొంతుల సత్యనారాయణ, నాగేందర్, ఎల్లం, రాజు, గుడాల శేఖర్‌లు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలి



దౌల్తాబాద్, సెప్టెంబర్ 05, మనం న్యూస్ః గత కొన్ని సంవత్సరాలుగా ఆశా వర్కర్లు ప్రజలకు ఆరోగ్య సేవలం దిస్తున్నారని, కానీ ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కనీస వేతనం రూ.18 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. 32 రకాల రిజిష్టర్‌లను ప్రభుత్వమే సప్లై చేయాలని డిమాండ్ చేశారు. టిపి, లెప్రసీ, కంటి వెలుగు సంబంధిత తదితర పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 2021లో ఆరు నెలలు పెండింగ్‌లో ఉన్న పిఆర్‌సి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## అనుమానస్పద స్థితిలో ఎద్దు మృతి



దౌల్తాబాద్, సెప్టెంబర్ 05, మనం న్యూస్ః అనుమానస్పద స్థితిలో ఎద్దు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ముత్యంపేట గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం జేర్ర రాజయ్య ప్రతి రోజు మాదిరిగానే సోమవారం రాత్రి తన వ్యవసాయ పొలం వద్ద పశువుల పాకలో కట్టేసి మేతను వేసి ఉంచారు. మంగళవారం ప్రతి రోజు మాదిరిగానే పేడ తీసేందుకు రాజయ్య వెళ్లి చూసేసరికి ఎద్దు మృతి చెంది ఉంది. దీని విలువ సుమారు రూ. 70 వేల ఉంటుందని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేసారు.



### గురుపూజోత్సవం సందర్భంగా

## ఉపాధ్యాయులకు సన్మానం

### సర్పంచ్ అప్పవారి శ్రీనివాస్




దౌల్తాబాద్, సెప్టెంబర్ 05, మనం న్యూస్ః గురుపూజోత్సవంలో భాగంగా సర్పంచ్ అప్పవారి శ్రీనివాస్ మంగళవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని గాజులపల్లి గ్రామంలో ప్రాథమిక న్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్యా బోధన అందిస్తున్న ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం సౌకర్యాలను అందిస్తుండడంతో ప్రభుత్వ పాఠశాలలకు తల్దింద్రులు విద్యార్థులను పంపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న జై కుమార్**

గురుపూజోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను జెడ్పి ఛైర్‌పర్సన్ సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు దౌల్తాబాద్ మండలానికి చెందిన జెడ్పిహెచ్ ఎస్ బాలుర పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న జై కుమార్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పి ఛైర్మన్ రోజాశర్మ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

## చేపలు అమ్ముకోవడానికి వెళ్లి అనంతలోకాలకు



పాపన్నపేట, సెప్టెంబర్ 05, మనం న్యూస్ః వలలో చిక్కిన చేపలను అ మ్ముకోవడానికి వెళ్తూ మార్గమధ్యంలో రోడ్డు ప్రమాదానికి గురై మత్స్యకార్మికుడు మృతి చెందిన సంఘ టన పాపన్నపేట మం డల పరిధిలోని కొడు పాక శివారులో చోటు చేసుకుంది. పాపన్న పేట ఎస్ఐ మహిపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అరిగె సాయిలు (40) చేపలు పట్టడమే ఆధారంగా జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం ఉదయం 11 గంటలకు యథావిధిగా చేపలు పట్టుకొని ఏడుపాయల కమాన్ వద్ద అమ్ముకోవడానికి తన టివిఎస్ ఎక్సెల్‌పై వెళ్తుండగా కొడుపాక శివారులో ద్విచక్ర వాహనం అదుపుతప్పి తలకు బలమైన గాయాలయ్యాయి. క్షతగాత్రున్ని మెదక్‌లోని ఓ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి తీవ్రంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం సోమవారం హైదరాబాద్‌కు తరలించే క్రమంలో మార్గమధ్యంలో మరణించాడని పోలీసులు తెలిపారు. కాగా భార్య మాధవి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

# కొందరి స్వలాభం కోసమే బిసిల ఐక్యతా రాగం

### బిసిలలో చిచ్చు పెడుతున్న రాజకీయ నిరుద్యోగులు

### బిసిలకు ప్రభుత్వం పెద్దపీట

గజ్వేల్, సెప్టెంబర్ 05, మనం న్యూస్ః స్వలాభం కోసం మాత్రమే పలువురు బిసి రాగం ఎత్తుకున్నారని గజ్వేల్ మండల పార్టీ అధ్యక్షులు బెండె మధు, కొండపాక మండల అధ్యక్షులు నూనె కుమార్, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు ర్యాగళ్ల దుర్గయ్యలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు రాగానే కులాలు గుర్తుకు వస్తాయని, వ్యక్తిగత రాజకీయ లబ్ధి పొందడం కోసం కొంతమంది వ్యక్తులు నిన్న మొన్నటి వరకు పదవులు అనుభవించి జెడ్పిటిసిలుగా, మున్సిపల్ ఛైర్మన్‌గా పదవులు అనుభవించిన వాళ్లే బిసిలతో రాజకీయ పబ్బం గడపాలని చూస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన చేస్తున్నారన్నారు. పదవులు ఉన్నపుడు గుర్తుకు రాని బిసిలు నేడు గుర్తుకు వచ్చారా అని ప్రశ్నించారు. రాజకీయంగా కొంతమంది లబ్ధి పొందడానికి మాత్రమే ఇలాంటి కుట్ర చేస్తున్నారని, ఇది బిసిల మధ్య చిచ్చుపెట్టే కుట్ర అని ఎద్దేవా చేశారు. ఇన్ని రోజులు పదవిలో ఉండి వారు బిసిల కోసం ఏం చేశారో చెప్పాలన్నారు. ఎన్నికలు రాగానే ఏదో ఒక రాగం ఎత్తుకొని బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతూ రాజకీయ లబ్ధి పొందాలనుకుంటున్న వారికి ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. రాజకీయంగా బిసిలు ఎదగాలనే ఉద్దేశ్యంతో మార్కెట్ కమిటీలలో రిజర్వేషన్‌లు తీసుకురావడం, బిసి బంధు ప్రవేశపెట్టడం, నేతన్నలకు పింఛన్, గౌడన్నలకు పింఛన్, వైన్స్ టెండర్లలో గౌడ్‌లకు రిజర్వేషన్‌లు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు మేకల కనకయ్య, మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాత్‌పల్లి సర్పంచ్ బచ్చలి మహిపాల్, మంగోల్ సర్పంచ్ కిరణ్, దర్గా సర్పంచ్ శ్రీనివాస్, బొబ్బాయిపల్లి సర్పంచ్ కోల శ్రీనివాస్, కుకునూరుపల్లి ఎంపిటిసి భూములుగౌడ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## కుర్తివాడలో ఘనంగా ప్రారంభమైన సప్తాహ



పాపన్నపేట, సెప్టెంబర్ 05, మనం న్యూస్ః మండల పరిధిలోని కుర్తివాడ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం నందు ఏడు రోజుల పాటు నిర్వహించే సప్తాహ కార్యక్రమాన్ని గ్రామస్తులు మంగళవారం రోజున ఘనంగా ప్రారంభించారు. భక్తులు వీణా నాదంతో నిరంతరం శివనామ స్మరణ చేస్తూ ఉంటారు. ప్రతి ఏటా శ్రావణమాసంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని పలు గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేస్తారు. ఈ సప్తాహ కార్యక్రమం సోమవారంతో ముగియనుంది. అదేరోజున అన్నదాన కార్యక్రమంతో కార్యక్రమాలు ముగుస్తాయని స్థానికులు తెలిపారు.



## ప్రతి ఒక్కరు ఓటరు హక్కుకు నమోదు చేసుకోవాలి

### డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్



గజ్వేల్, సెప్టెంబర్ 05, మనం న్యూస్ః భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కుకు 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ అన్నారు. మంగళవారం ఆయన గజ్వేల్‌లో మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఇప్పటికే ఓటరు జాబితా ప్రకటించినందున ఓటరు జాబితాలో పేర్లు ఉన్నాయో లేదో చూసుకోవాలని, 2023 అక్టోబర్ 01 నాటికి 18 ఏండ్లు నిండిన వారు ఫారం – 6 నింపి నూతన ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు, సందేహాలకు ఎన్నికల కమీషన్ టోల్ ఫ్రీ నెంబర్ 1950లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణులు పాల్గొన్నారు.

## గురువులను గౌరవించిన బిఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు ఓం ప్రకాష్



జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 05, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మండల కేంద్రంలోని స్థానిక కళాశాలలో సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కటికెల ఓం ప్రకాష్ తనకు విద్యనేర్పిన కళాశాలను మంగళవారం గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఆ కళాశాలలో విద్యను అందిస్తున్న అధ్యాపకులకు తనదైన శైలిలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యనేర్పిన గురువులను ఎప్పుడూ మరువకూడదన్నారు. జీవితంలో తల్లిదండ్రుల తర్వాత జీవితాన్ని గురించి జ్ఞానబోధ చేసేది గురువులు మాత్రమే అన్నారు. ప్రతి ఒక్కరు తమ జీవితంలో గురువులను మరువరాదన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు అశోక్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.